



6

ఆకట్టుకున్న కత్తిపోటు వేషధారణల ప్రదర్శన

మూలపేటలో బల్లెం, గొడ్డలి పోటుతో కళాకారులు



పిఠాపురంలో బంకిమ్ చంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్



కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో భారతమాత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ

కాకినాడలో వందేమాతరం 150ఏళ్ల సంబరాలు





కాకినాడలో వందేమాతరం గీతాలాపనలో విద్యార్థులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు రాధామోహన్‌దాస్ అగర్వాల్, సానా సతీష్, ఎమ్మెల్సీ సోము, ఎమ్మెల్యే నల్లమిల్లి

6



జాతీయ జెండాలతో విద్యార్థినులు, ఓ చిన్నారి



కాకినాడలోని ది జయలక్ష్మి కో ఆపరేటివ్ సొసైటీ భవనం

మూడున్నరేళ్లు దాటేసినా..

జయమేది!

నేటికీ తేలని జయలక్ష్మి సొసైటీ కేసు

కాకినాడ రూరల్ పరిధిలోని సర్పవరం జంక్షన్ ప్రధాన కేంద్రంగా ది జయలక్ష్మి మ్యూచువల్ ఎయిడెడ్ మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరిట ఎన్నో ఏళ్లుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించేది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది డిపాజిటర్లు ఇందులో డబ్బులు పొదుపు చేశారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, విశాఖ జిల్లాల్లో 29 బ్రాంచీల ద్వారా 20 వేల మంది నుంచి రూ.582 కోట్ల వరకు డిపాజిట్లు సేకరించి 2022 ఏప్రిల్ 6న బిచాణా ఎత్తేసింది. బాధితులు రోడ్డెక్కడంతో ప్రభుత్వం సీబీసీఐడీ విచారణకు ఆదేశించింది. కేసు విచారణలో భాగంగా కుంభకోణానికి ప్రధాన సూత్రదారులైన జయలక్ష్మి సొసైటీ ఛైర్మన్ రాయవరపు సీతారామాంజనేయులు, వైస్ ఛైర్మన్ రాయవరపు బదరీ విశాలాక్షి, డైరెక్టర్లు రాయవరపు జయమణి, చక్రభాస్కరరావు, ప్రబల మల్లిఖార్జునరావు, మంగళంపల్లి వెంకట సుబ్రహ్మణ్యకుమార్, వారణాసి శాంతేశ్వరరావు, దూళ్ల శ్రీనివాస్, ఆర్.నాగేశ్వరరావు, జయశంకర్‌లను సీఐడీ అరెస్ట్ చేసి కోర్టుకు తరలించింది. వీరికి సంబంధించిన రూ.450 కోట్ల విలువైన 98 స్థిరాస్తులను సీజ్ చేసి కోర్టుకు అటాచ్ చేసింది. ఈ ఆస్తులను వేలం వేసి బాధితులకు న్యాయం చేయాల్సి ఉన్నా ఇదేదీ జరగడం లేదు. కేసు రాజమహేంద్రవరంలోని పీడీజే న్యాయస్థానంలో కొనసాగుతుండగా పదేపదే కేసులో సీఐడీ వాయిదాలు కోరుతోంది. దీంతో వేలం ప్రక్రియ ఎప్పటికీ జరుగుతుందో అంతు పట్టడం లేదు. బాధితులకు న్యాయం చేసేందుకు సీఐడీ అటాచ్‌లో ఉన్న రూ.450 కోట్ల స్థిరాస్తులను వేలం వేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ షాన్‌మోహన్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వేలం ప్రక్రియ ముందుకు సాగేలా సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. కానీ సీఐడీ చొరవ చూపడం లేదు.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

రూ.582 కోట్ల జయలక్ష్మి సొసైటీ స్కాం బాధితులకు న్యాయం కనుచూపు మేరలో కనిపించడం లేదు. సీజ్ చేసిన ఆస్తులు వేలం వేసి న్యాయం చేసేందుకు సీఐడీ ప్రయత్నించడం లేదు. పదే పదే కేసులో వాయిదాలు కోరుతూ బాధితులను ముప్పుతిప్పలు పెడుతోంది. స్కాం సమయంలో సీజ్ చేసిన రూ.5.50 కోట్ల నగదు విడుదల చేయాల్సి ఉన్నా అదీ చేయడంలేదు. తాజాగా సొసైటీకి రుణ వసూళ్ల కింద జమయిన రూ.7.50 కోట్లు సీఐడీ ఏకంగా ఫ్రీజ్ చేసేసింది. వీటిని బాధితులు పంచుకోకుండా అకౌంట్లు స్తంభింపచేసింది. అదే సమయంలో పులిమీద పుట్రలా స్కాంకు ముందు నిందితులు జరిపిన లావాదేవీల ఆధారంగా రూ.15 కోట్లు పన్ను చెల్లించాలంటూ ఐటీ శాఖ ప్రస్తుత సొసైటీకి ఇటీవల నోటీసులు జారీచేసి షాక్ ఇచ్చింది. నిందితుల ఆస్తులు వేలం వేసి డబ్బులు ఇవ్వాలని విజయవాడ కోపరేటివ్ ట్రిబ్యునల్ కేసులూ కొలిక్కిరావడం లేదు. ఇప్పట్లో న్యాయం జరిగే అవకాశాలు క్రమేపీ క్షీణించుకుపోతుండడంతో చిన్న డిపాజిటర్లు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నారు.

డిపాజిట్‌దారులు 21,895

కుంభకోణానికి సంబంధించి 21,895 మంది డిపాజిట్‌దారులకు 2022 నాటికి వడ్డీతో కలిపి చెల్లించాల్సిన మొత్తం రూ.511 కోట్లు ఉంది. రూ.లక్షలోపు డిపాజిట్‌దారులు 13,249 మంది ఉండగా రూ.32.72 కోట్లు చెల్లించాల్సి ఉంది. రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల మధ్య డిపాజిట్‌దారులు 2,384 మంది ఉండగా వీరికి రూ.37.83 కోట్లు, రూ.3 నుంచి రూ.4 లక్షల లోపు 810మంది ఉండగా వీరికి రూ.27.99 కోట్లు, రూ.5లక్షలలోపు 677 మంది బాధితులు ఉండగా వీరికి రూ.30.41 కోట్లు, రూ.5 లక్షలు ఆపైన బాధితులు 2,563 మంది ఉండగా వీరికి రూ.349 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది.

ఆ డబ్బూ సీజ్...

సీజ్ చేసిన ఆస్తుల వేలానికి సీఐడీ చొరవ చూపకపోగా.. గతంలో సీజ్ చేసిన రూ.5.50 కోట్లు విడుదల చేయడానికి సీఐడీ ఆసక్తి చూపడం లేదు. తాజాగా సొసైటీకి మరోషాక్ ఇచ్చింది. కుంభకోణం తర్వాత ఏర్పడ్డ కొత్త పాలకవర్గం రుణాలు తీసుకున్న వారిని గుర్తించి రూ.7.50 కోట్లు రాబట్టింది. దీంతో చిన్న డిపాజిటర్లకు చెల్లించి న్యాయం చేస్తారని భావించారు. కానీ ఈలోపు సీఐడీ షాక్ ఇచ్చింది. కొన్ని రోజుల కిందట ఈ నగదును సీజ్ చేసేసింది. దీంతో ఇప్పుడు బాధితులు లబోదిబోమంటున్నారు. మరోపక్క కుంభకోణానికి ముందు నిందితులు రెండు పాన్ కార్డులు వినియోగించారు. ఒకటి ఇప్పటికీ నడుస్తుండగా.. మరొకటి వినియోగంలో లేదు. 2017-2018 నాటి సొసైటీ కోట్ల రూపాయల లావాదేవీల ఆధారంగా ఇప్పుడు రూ.15 కోట్ల ఆదాయపు పన్ను చెల్లించాలంటూ ఐటీ నోటీసులు జారీ అయ్యాయి. దీంతో ఇప్పుడున్న పాలకవర్గానికి షాక్ తగిలినట్లయింది. ఒకపక్క సీఐడీ, మరోపక్క ఐటీ నుంచి ముప్పేట దాడి జరుగుతుండడంతో ప్రస్తుతం పాలకవర్గం నెత్తీనోరు బాదుకుంటోంది.

కేసులపై కేసులు దాఖలు..

నిందితులు, రుణగ్రహీతల ఆస్తులు వేలం వేసి తమకు ఆ డబ్బు ఇవ్వాలంటూ విజయవాడలోని డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ట్రిబ్యునల్‌లో బాధితుల తరపున సొసైటీ సభ్యులు ఇప్పటివరకు 13 కేసులు దాఖలు చేశారు. తాజాగా మరో 30 కేసులు దాఖలు చేశారు. ఈ కేసులకు సంబంధించి ఆస్తుల విలువ రూ.70 కోట్లు ఉంది. వీటిపై తుది తీర్పు వస్తే కొంత వరకు నగదు తిరిగొచ్చే అవకాశం ఉంది. ఈ డబ్బొస్తే చిన్న బాధితులకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నా ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి.

- మూడున్నరేళ్లుగా సాగదీత
- ఎటూ తేల్చని సీఐడీ
- వాయిదాలతో కాలయాపన
- రూ.450 కోట్ల ఆస్తులు సీజ్
- వేలంపై ఎడతెగని జాప్యం
- తాజాగా అకౌంట్లలో నగదు సీజ్
- 43 కేసులు దాఖలు

పామాయిల్.. భళా!

- పుంజుకుంటున్న గెలల ధర.. టన్నుకి రూ.19,635
- గతనెల నుంచి స్థిరంగా..
- ఇక్కడినుంచి తెలంగాణకు తరలిపోతున్న పంట
- ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్ బాగా ఇవ్వడమే కారణం



సామర్లకోట, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మెట్ట రైతులకు వరంగా మారిన పామాయిల్ గెలల ధర తరచూ ఆటుపోట్లకు గురవుతోంది. నాలుగునెలలుగా గెలల ధరల్లో పెరుగుదల కనిపించడంతో రైతుల్లో ఆనందం కనిపిస్తోంది. 2023లో అత్యధికంగా టన్ను ధర రూ.23వేల వరకూ పలికింది. 2024 నాటికి అది రూ.13,500లకు దిగజారింది. కేంద్రం ముడి పామాయిల్ దిగుమతి సుంకం అంచనాలకు మించి తగ్గించడంతో ఆ ప్రభావం పామాయిల్ గెలల ధరపై పడింది. ఈ దశలో రైతులు పామాయిల్ తోటల తొలగింపు దిశగా ఆలోచనలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. దిగుమతి సుంకాన్ని 5.5శాతం నుంచి 27.5శాతానికి పెంచడంతో పామాయిల్ రైతులకు మెరుగైన ఆదాయం లభించే అవకాశాలు వచ్చాయి. దీంతో 2025, జనవరి నుంచి పామాయిల్ గెలల ధరలు పెరగడం మొదలై మార్చి నాటికి రూ.20,935కు చేరింది. తిరిగి జూన్ నాటికి ధర రూ.17,340కు దిగజారింది. అప్పటినుంచి మెల్లమెల్లగా పెరుగుతూ జూలై నెలలో రూ.17,997, ఆగస్టులో రూ.19,107, సెప్టెంబరులో రూ.19,370లకు పెరిగింది. అక్టోబరులో ఆ ధర కొనసాగుతోంది. నవంబరు మొదటిపక్షానికి రూ.20వేల వరకూ పెరగొచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కడ ఫ్యాక్టరీల కారణంగా..

ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నా ఇక్కడ సాగవుతున్న పంటను తెలంగాణ రాష్ట్రం దిగుబడి చేసుకుని అధిక ప్రయోజనాలు పొందుతోంది. అక్కడి ఫ్యాక్టరీల్లో ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్ (ఓఈఆర్)ని చూపుతూ రైతులకు అధిక ధర ఇవ్వడంవల్లే సహజంగానే మన రాష్ట్ర పామాయిల్ పంట దిగుబడులు రైతులు తెలంగాణ వైపు మొగ్గు చూపుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉభయగోదావరి జిల్లాలో ఉన్న ఫ్యాక్టరీలు పాతవి కావడంవల్ల తక్కువ ఓఈఆర్ చూపుతూ ధర తగ్గిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సీపీసీపీ నిబంధనల ప్రకారం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్‌ను ప్రామాణికంగా తీసుకోవాలి. ఆయిల్‌ఫెడ్ నిర్వహించే ఫ్యాక్టరీల్లో తాజా పండ్ల నుంచి తీసే నూనెశాతం ప్రకారం రైతులకు ధర చెల్లించాలి. కానీ గత ప్రభుత్వం ఆయిల్‌ఫెడ్ పరిధిలోని కొన్ని ఫ్యాక్టరీలను ఆధునికీకరిస్తామని చెప్పి తూతూమంత్రంగా మరమ్మతులు చేసి వదిలేసింది. దీంతో ఆశించిన ఫలితాలు రాకపోగా రైతులు ధర విషయంలో నష్టపోవాల్సి వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ పంట 13ఉమ్మడి జిల్లాలకుగాను 9 జిల్లాలకు విస్తరించి 5.66 లక్షల ఎకరాలతో రాష్ట్రంలోనే 49శాతం పామాయిల్ పంట సాగువతున్నట్లు ప్రభుత్వ గణాంక సమాచారం ద్వారా తెలుస్తోంది. ఎకరానికి 7.92 టన్నుల దిగుబడి వస్తోంది. గంటకు 461 టన్నుల క్రషింగ్ సామర్థ్యంఉన్న 13 ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. అయినా ఆశించిన ధర లభించడం లేదన్న ఆవేదనలున్నాయి. దీనికి గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలే ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు మాత్రమే పామాయిల్ పంట సాగులో సింహభాగం ఆక్రమించాయి. ఉమ్మడి పశ్చిమలో 1.50లక్షల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా ఉమ్మడి తూర్పులో 80వేల ఎకరాల్లో సాగవుతోంది. ఇందులో 20వేల ఎకరాలు ఇంకా ఫలసాయానికి రానివి కావడం గమనార్హం. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి పెద్దాపురం, గండేపల్లి, రాజానగరం, రంగంపేట, అనపర్తి, బిక్కవోలు, జగ్గంపేట మండలాల్లో పామాయిల్ పంటసాగులో ముందున్నాయి. వరిలాగే కౌలువిధానం ఈ పంటలోకి ప్రవేశించింది. తోటల దిగుబడి ఆధారంగా 3 నుంచి5 టన్నుల శిస్తు లభిస్తోంది. టన్ను రూ.23వేల ధర ఉన్నపుడు ఎగబడిన కౌలుదారులు ఆ ధర రూ.13వేలకు దిగజారినపుడు వెనుకంజ వేశారు. తిరిగి కౌలుదారుల ఉనికి కనిపిస్తోంది. టన్నులకు బదులుగా ఎకరానికి రూ.50వేలనుంచి రూ.70వేల నగదు రూపంలో ఇవ్వడానికి కౌలురైతులు సిద్ధపడుతున్నారు. ప్రస్తుతం కేంద్రం నూనె గింజల అభివృద్ధి పథకంలో భాగంగా పామాయిల్ మొక్కలు కొత్తగా నాటే వారికి హెక్టారుకు రూ.25వేల పంట సాయం అందిస్తోంది. ఈ కారణంగా తిరిగి పామాయిల్ తోట విస్తీర్ణం పెరుగుతోందని ఉద్యానవనశాఖ అధికారులు చెప్తున్నారు. రంగంపేటమండలం మర్రిపూడిలో మొత్తం వ్యవసాయ భూమిలో 65శాతం పామాయిల్ పంటతో కొత్త రికార్డు సృష్టించింది. గతప్రభుత్వ తప్పులను సవరించి కూటమిప్రభుత్వం ఆమోదయోగ్యమైనవిధానాలు అమలుచేయాలని రైతులు కోరుతున్నారు.

పిల్లల ఎదుగుదలకు అయోడిన్ ఎంతో అవసరం

- డీఎంహెచ్‌వో నరసింహనాయక్

జీజీహెచ్(కాకినాడ), నవంబరు 7(ఆంధ్రజ్యోతి): సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అయోడిన్ లోపాన్ని నివారించవచ్చని, పిల్లల ఎదుగుదలకు ఇది ఎంతో అవసరమని డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ తెలిపారు. జాతీయ అయోడిన్ రుగ్మతల వారోత్సవాల్లో భాగంగా జిల్లా వైద్యఆరోగ్య కార్యాలయం వద్ద శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరానికి తగిన అయోడిన్ అందక థైరాయిడ్ గ్రంథి పనితీరును దెబ్బతీసి గాయిటర్, హైపోథైరాయిడింకు దారితీస్తుందన్నారు. ఈ లోపంతో యుక్త వయసులో కూడా అనేక అనారోగ్య రుగ్మతలు సంభవిస్తాయన్నారు. అయోడిన్ లోపంవల్ల మహిళల్లో గర్భస్రావం, పురుషుల్లో బుద్ధి మాంద్యం వస్తాయన్నారు. అయోడిన్ అధికంగా ఉండే దానిమ్మ, పెరుగు, స్ట్రాబెర్రీ, బంగాళాదుంప వంటివి ఆహారంగా తీసుకోవాలన్నారు. నీళ్లు ఎక్కువ తీసుకోవాలని, వేయించిన, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎన్సీడీ, ఆర్బీఎస్కే పీవో డాక్టర్ అరుణ, లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ చలమయ్య, డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్‌ప్రభాకర్, డాక్టర్ కృష్ణవాసన్ పాల్గొన్నారు.



అయోడిన్ లోపం నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో

కాకినాడలో కేన్సర్‌పై అవగాహన ర్యాలీ

జీజీహెచ్(కాకినాడ), నవంబరు 7(ఆంధ్రజ్యోతి): కేన్సర్‌ను ప్రతిఒక్కరూ అవగాహన చేసుకోవడం ద్వారా నివారించవచ్చని సామాజిక వైద్యసేవా విభాగం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విభాగాధిపతి డాక్టర్ పి.సుజాత తెలిపారు. కాకినాడ రేచర్లపేటలో రంగరాయ వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో కేన్సర్‌పై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేన్సర్ పై ప్రజల్లో చైతన్యం, అవగాహనకోసం క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వారా కేన్సర్ల నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 18ఏళ్లు నిండిన వారంతా నోరు, రొమ్ము, గర్భాశయ కేన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. పొగాకు, మద్యపానం వాడకం నిషేధించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కేన్సర్‌పై అవగాహన కల్పించారు. అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ తిరుమలరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రుక్మిణి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ హరీష్, డాక్టర్ శ్రావణి, సీనియర్ రెసిడెంట్లు సుజిత, సునీల్ పాల్గొన్నారు.



కేన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు





7

క్షణికావేశం.. తీసుకున్నాడు ప్రాణం!

ఎంతో అందమైన కుటుంబం..
అన్యోన్యమైన కుటుంబం..
వీరిద్దరు.. వీరికి ఇద్దరు.. అటువంటి
ఇంట అనుమానం పెనుభూతమైంది..
జీవితాలను చెల్లాచెదురుచేసేసింది..
ఆ తండ్రి ఇద్దరు పిల్లలు ఉన్నా
ఏమాత్రం ఆలోచించలేదు..
క్షణికావేశంలో పీక కోసి భార్య
ప్రాణాలు తీయడానికి
ప్రయత్నించడమే కాదు.. తానూ
ఆత్మహత్య చేసుకున్నాడు.. ప్రస్తుతం
భార్య ఆసుపత్రిలో చికిత్స
పొందుతుండగా..క్షణికావేశంలో
పీక కోసుకున్న భర్త మృతిచెందాడు..
ఈ విషాదఘటన కాకినాడ రూరల్
మండలం తూరంగిలో జరిగింది..





నే మోసం పట్టలేరా!

యథేచ్ఛగా సాగుతున్న కల్తీ నెయ్యి విక్రయాలు

(ఆంధ్రజ్యోతి-పిఠాపురం)

కార్తీకమాసంతో పాటు పర్వదినాల సమయాల్లో దేవుడి వద్ద దీపాలు వెలిగించేందుకు ఆవు నెయ్యి, దీపం నూనె వినియోగిస్తారు. వీటిని అత్యంత పవిత్రంగా భావిస్తూ భక్తులు కొనుగోలు చేస్తూ ఉంటారు. ఒక్క కార్తీకమాసంలోనే కోట్లాది రూపాయల విలువైన ఆవు నెయ్యి, దీపం నూనె, నెయ్యితో కలిపిన వత్తుల విక్రయాలు జరుగుతుంటాయి. స్వచ్ఛమైన ఆవు నెయ్యి, దీపం నూనెగా చెబుతూ విక్రయిస్తున్న వాటిలో కల్తీలే అధికంగా ఉంటున్నాయి. జంతువుల కొవ్వు, కళేబరాలు(చర్మాలు), వ్యర్థాలు వినియోగించి కల్తీ నెయ్యి, దీపం నూనె , నెయ్యితో వత్తులు తయారు చేసి విక్రయిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు ఆలయాల వద్ద జరిగే విక్రయాల్లో ఇలా కల్తీ వాటితో యారు చేసినవేనని చెబుతున్నారు.

- కార్తీక దీపానికి పాపం..
- మార్కెట్‌లో కల్తీ నెయ్యి
- అదే వినియోగిస్తున్న భక్తజనం
- పిఠాపురంలో తయారీ కేంద్రాలు
- పట్టించుకోని అధికారులు
- ఏళ్ల తరబడి దందా
- వదలని మామూళ్ల మత్తు
- అన్ని ఆలయాల వద్ద ఇంతే

నిబంధనల సాకు

గతేడాది పిఠాపురంలో భారీ ఎత్తున జంతువుల కొవ్వు, కల్తీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆహార నియంత్రణశాఖ అధికారులు వచ్చి శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపారు. అది కల్తీ నెయ్యి కాదని, నూనెగా తేల్చారు. అయితే జంతువుల కొవ్వు ఉపయోగించి దీపం నూనె తయారు చేయడం భక్తు లను మోసగించడం కిందకే వస్తుంది. జంతువుల చర్మం, కొవ్వు, ఇతర వ్యర్థాలు వినియోగించి నెయ్యి లేదా నూనె తయారు చేయడం నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తుంది. అయితే అధికారులు మాత్రం కల్తీ నెయ్యి కాదని, నూనె అంటూ చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు మరింత చెలరేగిపోతున్నారు. పిఠాపురం, తుని ప్రాంతాలతో పాటు సామర్లకోట, పెద్దాపురం, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, కాకినాడ నగర శివార్లు, తాళ్లరేవు తదితర ప్రాంతాల్లో ఇటువంటి తయారీ కేంద్రాలు ఉన్న ట్లు చెబుతున్నారు. వీటిపై అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే మరింత ప్రమాదం పొంచి ఉందని పలువురు వాఖ్యానిస్తున్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా జంతువుల కొవ్వును ఉపయోగించి కల్తీ నెయ్యి, నూనె తయారు చేయడం దారుణమని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వా వెంకటేశ్వరరావు అన్నారు.వీటిని నియంత్రించాల్సిన అధికారులు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదన్నారు.

భక్తి మాటున కల్తీల కాలం..

కార్తీకమాసంలో అన్ని ఆలయాల్లోనూ అత్యంత భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగిస్తారు.ఆ భక్తి మాటున కల్తీలు కాలం వెళ్లబుచ్చుతున్నాయి. కల్తీ నెయ్యి, నూనె విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొంతకాలం కిందట తునిలో, రెండు రోజుల కిందట పిఠాపురంలో జంతువుల కొవ్వు, వ్యర్థాలు, చర్మాలు వినియోగించి కల్తీ నెయ్యి, నూనె తయారు చేస్తున్న దందా వెలుగుచూసింది. పిఠాపురంలో గత మూడేళ్లలో ఐదు సార్లు ఈ కల్తీ నెయ్యి తయారీ కేంద్రాలపై అధికారులు దాడులు చేసి జంతువుల కొవ్వు, కల్తీ నెయ్యి, దీపం నూనెలను స్వాధీనం చేసుకున్నారు. శాంపిల్స్‌ను పరీక్షలకు పంపుతున్నామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. కల్తీ నెయ్యి దందా మాత్రం ఆగడం లేదు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి కిలో రూ.2 వేల వరకూ ఉంటుంది.అదే కల్తీ ఆవు నెయ్యి, దీపం నూనె పేరుతో కిలో రూ.300 నుంచి రూ. 500 లకు విక్రయిస్తున్నారు. కల్తీ నెయ్యిని ఆవు నెయ్యిగా భ్రమింప చేయడంతో పాటు మార్జిన్లు అధికంగా ఇస్తూ కల్తీ నెయ్యి, దీపం నూనె ప్యాకెట్లు విక్రయాలు జరుపుతున్నారు. అసలుకు నకిలీకి తేడా తెలియకుండా ఆవు నెయ్యి వాసన వచ్చేలా కొన్ని రసాయనాలు కలిపి వీటిని తయారు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో కిలో, అరకిలో ప్యాకెట్లుగా గాకుండా ప్యాకెట్లు, డబ్బాల్లో వేసి విక్రయాలు సాగిస్తున్నారు. కల్తీ నెయ్యి, దీపం నూనె తయారీదారులు వీటిని ఇతర ప్రాంతాలకు పంపి అక్కడ ప్యాకింగ్ చేయించి తిరిగి ఇక్కడకు తీసుకువచ్చి వాటిని ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ ఆలయాల వద్ద విక్రయాలు సాగిస్తున్నారు.

'వందే మాతరం' ఇది.. మా తరం

» 150 ఏళ్ల సంబరాల్లో విద్యార్థులు

వందేమాతరం గేయం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు శుక్రవారం దేశభక్తిని చాటుతూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో 150వ సంఖ్యలోను, వందే మాతరం ఆకారంలోను ఒదిగి దేశంపట్ల, వందేమాతరం గేయం పట్ల తమకున్న గౌరవాన్ని తెలియజేశారు. కాగా, విద్యార్థులను పలువురు అభినందించారు.


రాజోలు మండలం పాదలాడలో శాంతినికేతన్ విద్యార్థులు


ముమ్మిడివరం మండలం ఉషాకిరణ్ ఐటీఐలో..


మామిడికుదురులో వందేమాతరం ఆకారంలో ఒదిగిన దీప్తి విద్యార్థులు


అమలాపురంలోని సర్ సీవీ రామన్ పాఠశాలలో జాతీయ జెండాతో..


అన్నవరంలో సత్యదేవ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రదర్శన


ఏలేశ్వరం గురుకుల పాఠశాల ఆవరణలో 150 అంకెల ఆకారంలో ఒదిగిన బాలికలు


రాజానగరంలో వందేమాతరం అక్షర రూపంలో గాయత్రి పాఠశాల విద్యార్థులు

కాకినాడలో ఘనంగా 'వందేమాతరం' 150 ఏళ్ల సంబరాలు

» హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు రాధామోహన్ దాస్ అగర్వాల్, సానా సతీష్, ఎమ్మెల్సీ సోము, ఎమ్మెల్యే నల్లమిల్లి



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు.. స్వాతంత్ర్య పోరాటంలోని సన్నివేశాల నాటిక ప్రదర్శిస్తున్న దృశ్యం

కాకినాడ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): వందేమాతరం నినాదంతో ఆ ప్రాంతం మార్మోగింది. బ్రిటీష్ పాలకుల విభజన ఆలోచనలకు చరమగీతం పాడేలా అందరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన వందేమాతరం గీతం 150ఏళ్లు పూర్తి చేసుకున్నవేళ.. 'స్వరాజ్యం-స్వదేశీ-సమైక్యత' అనే నినాదంతో కాకినాడలో సంబరాలు అంబరాన్నంటాయి. కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కాకినాడ గాంధీనగర్ పార్కు వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, విశిష్ట అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యుడు రాధామోహన్‌దాస్ అగర్వాల్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పంతాడ సురేష్ హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

వందేమాతర గేయాన్ని విష్ణు దిగంబర్ పులస్కర్ ఆలపిస్తుండగా మహ్మద్ అలీ అడ్డుకున్న ఘట్టంతోపాటు స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలోని కొన్నిసన్నివేశాలను నాటికల రూపంలో ముందుగా ప్రదర్శించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ దేశ విభజనకు నాంది పలికిన కాకినాడ ప్రాంతంలోనే వందేమాతరం గీతానికి అవమానం జరిగిందని, నేడు అదే ప్రాంతంలో వందేమాతరం 150ఏళ్ల వేడుక జరుపుకోవడం చారిత్రక ఘట్టమని అన్నారు. ఎక్కడైతే వందేమాతరం గేయానికి అవమానం జరిగిందో అక్కడే 150ఏళ్ల వేడుకలు జరపడం చరిత్రేనని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆలోచనలను ప్రేరేపించే అనేక కార్యక్రమాలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం చేపట్టడం మంచి నిర్ణయమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. మతపరమైన ఆలోచనలకు నాంది పలికింది కాకినాడలో ఏఐసీసీ సమావేశమన్నారు. రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు మాట్లాడుతూ కాకినాడలో పూర్తి వందేమాతరం గీతాన్ని ఎక్కడ అడ్డుకున్నారో అక్కడే 150ఏళ్ల వందేమాతర వేడుకలు నిర్వహించడం, అందులో తాను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాధా మోహన్ దాస్ అగర్వాల్ మాట్లాడుతూ.. వందేమాతరం గొప్పతనాన్ని వివరించారు. తొలి సారిగా తాను కాకినాడ వచ్చానన్నారు. వందేమాతరం 150ఏళ్ల ఉత్సవంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఒక దేశద్రోహి పేరు కాకినాడలో ఓ వీధికి పెట్టడం విచారకరమని, ఈవిషయాన్నిప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. వందేమాతరం గీతాలాపన సమయంలో కాంగ్రెస్‌నేత మహ్మద్ అలీ అడ్డుకున్నారన్నారు. కాకినాడలో అఖిల భారత్ కాంగ్రెస్ మహాసభలు వందేమాతారం గీతాన్ని గాయపరిచిన కాంగ్రెస్‌కు బుద్ధి వచ్చేలా కాకినాడలో కార్యక్రమం ఏర్పాటు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అభినందించారు. వేలాది మంది విద్యార్థులతో వందేమాతరం పూర్తిగేయాన్ని పాడించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.


కొత్తపల్లి మండలం మూలపేటలో గౌరీదేవి ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రదర్శించిన కత్తిపోటు వేషాలు




పెళపెళ.. వరుస ఊచకోత!

పక్కలో బల్లెం, పొట్ట మధ్య లోపల నుంచి బల్లెంతో పొడవడం, జబ్బపై కత్తితో నరకడం, పొట్ట లోపల నుంచి కత్తితో పొడవడం, వినాయకుడి వేషంలో నరకాసురున్ని వధించడం, రంపంతో కోయడం వంటి ఒళ్లు గగుర్పాటు కలిగించే వేషధారణలతో ప్రదర్శనలు ఇచ్చి కళాకారులు ఆకట్టుకున్నారు.

» గగుర్పాటు కలిగించేలా కత్తిపోటు వేషధారణల ప్రదర్శన

» కొత్తపల్లి మండలం మూలపేటలో గౌరీదేవి ఉత్సవాల ముగింపులో ఆకట్టుకున్న కళాకారులు

కొత్తపల్లి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం మూలపేటలో గౌరీదేవి ఉత్సవాలు ముగింపు సందర్భంగా పట్టుసాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఈ ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతిఏటా కార్తీక పౌర్ణమి తర్వాత గౌరీదేవిని ఆలయంలో ప్రతిష్ఠించి విశేషపూజలతో అంగరంగ వైభవంగా ముగింపుఉత్సవాలు నిర్వహించడం మూలపేటలో ఆనవాయితీగా వస్తోంది. కత్తిపోటువేషాల ప్రదర్శన ఖర్చుతో కూడినది కావడంతో మూడేళ్లకు ఒకసారి జరుపుతుంటామని నిర్వాహకులు తెలిపారు. కొత్తపల్లి గాజులదొడ్డిలో ముగింపు ఉత్సవాలను బ్యాండ్ మేళాలతో, తీన్మార్ ప్రదర్శనలతో వైభవంగా నిర్వహించారు.

రెవెన్యూ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో మనవాళ్లు

అనంతపురంలో రెవెన్యూ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వీటిలో కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, అల్లూరి జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.






అనంతపురంలో జరిగిన రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీల్లో భాగంగా ప్రారంభ కవాతు చేస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఉద్యోగులు


కొత్తపట్నం వద్ద కోతకు గురైన బీచ్ రోడ్డును పరిశీలిస్తున్న బాషా

తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ చైర్మన్ బాషా

కొత్తపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకారులకు ఉద్యోగ, ఉపాధి విషయాల్లో ఎదురవుతున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ షేక్ ఖలీఫతుల్లా బాషా పేర్కొన్నారు. మొంథా తుపాన్‌కు కోతకు గురైన కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. సుబ్బంపేట రచ్చబండ వద్ద మత్స్యకారులతో తుఫాన్ సహాయక చర్యలు, స్థానిక పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం, ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వంటి అంశాలపై చర్చించారు. పర్యటనలో ఏపీ ముస్లిం వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు షేక్ రఫీ, ఆర్టీఐ ఆంధ్రప్రదేశ్ జేఏసీ అధ్యక్షుడు పప్పు దుర్గా రమేష్, ముస్లిం థింకర్స్ ఫోరం సహ కన్వీనర్ హసన్ షరీఫ్ పాల్గొన్నారు.


ఉప్పాడ బీచ్ రోడ్డులో సిమెంటు కాంక్రీటు పనులను పరిశీలిస్తున్న క్రాంతి

శరవేగంగా బీచ్ రోడ్డు మరమ్మతులు

ఆర్అండ్‌బీ సూపరింటెండెంట్ ఇంజనీరు క్రాంతి

కొత్తపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ సమయంలో కెరటాల ధాటికి ఛిద్రమైన ఉప్పాడ బీచ్ రోడ్డు మరమ్మతు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆర్అండ్‌బీ ఎస్ఈ క్రాంతి తెలిపారు. బీచ్ రోడ్డులో పెద్ద వంతెన సమీపంలో కెరటాల ఉధృతికి రోడ్డు విరిగినచోట సిమెంటుతో చేపట్టిన కాంక్రీటు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. ఎస్ఈ వెంట ఇన్‌చార్జి ఈఈ నర్సయ్య, జేఈఈ లోవరాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ బుజ్జి వున్నారు.


దాత రవికుమార్ దంపతులకు స్వామి, అమ్మవార్ల ఫొటో అందజేస్తున్న ఈవో జగన్మోహనశ్రీనివాస్

పాదగయలో నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

పిఠాపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి దేవస్థానంలోని నిత్యాన్నదాన పథకం ట్రస్టుకు గొల్లప్రోలుకు చెందిన దంగేటి రవికుమార్-సాయిరత్నం దంపతులు రూ.1,01,116 విరాళాన్ని శుక్రవారం ఈవో కాట్నం జగన్మోహనశ్రీని వాస్‌కు అందజేశారు. దంగేటి అప్పన్న, అచ్యుత పేరున ప్రతిఏటా కార్తీక పౌర్ణమి రోజున అన్నదానం జరపాలని కోరారు. దాత కుటుంబ సభ్యులను ఈవో సత్కరించి స్వామి, అమ్మవార్ల చిత్రపటం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు. సూపరింటెండెంట్ వీరభద్రరావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దత్తాత్రేయ పాల్గొన్నారు.



65 కిలోల ఇత్తడి రుద్రాక్ష మండపం బహూకరణ

ఆత్రేయపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలిలో వేంచేసియున్న ఉమాకమండలేశ్వరస్వామికి ర్యాలి సుబ్బారావు జ్ఞాపకార్థం లక్ష్మీమాణిక్యాంబ కుమారులు, కుమార్తెలు 65 కిలోల ఇత్తడితో రుద్రాక్ష మండపం చేయించారు. శుక్రవారం దానిని ఆలయానికి బహూకరించగా సంప్రోక్షణ అనంతరం స్వామివారికి అలంకరించారు. దాతలకు స్వామివారి చిత్రపటం, శేష వస్త్రంలను ఈవో బీహెచ్‌వీ రమణ మూర్తి అందజేశారు.



క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీలు పద్మశ్రీ, రాజశేఖరం (పక్కన) స్క్వాష్ చాంపియన్‌షిప్‌లో తలపడుతున్న క్రీడాకారులు

క్రీడలతో మరింత ఆత్మవిశ్వాసం

69వ అంతర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్క్వాష్ చాంపియన్‌షిప్ ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం పేర్కొన్నారు. కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో శుక్రవారం సాయంత్రం 69వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్క్వాష్ చాంపియన్‌షిప్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రకాశనం అనంతరం క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సతీష్‌కుమార్ అధ్యక్షత వహించారు. అండర్-14, 17, 19 బాలబాలికల విభాగాల్లో పోటీలు జరగనున్నాయి.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్క్వాష్ అనేది కేవలం క్రీడ మాత్రమే కాదని... శరీరం మనసును సమానంగా శక్తివంతం చేసే ఆరోగ్యకరమైన కసరత్తు అన్నారు. ఈ వేగవంతమైన ఇండోర్ గేమ్ గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుందని, శక్తి సమన్వయాన్ని పెంపొందిస్తుందన్నారు. వేగవంతమైన స్పందన సామర్థ్యాలను మెరుగుపరుస్తుందన్నారు. యువతలో దృష్టికి పదునుపెట్టి, ఒత్తిడిని తగ్గిస్తూ వ్యూహాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసే ప్రత్యేకత కూడా ఈ ఆటలో ఉందన్నారు. కొత్త స్నేహాలు, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి స్క్వాష్ ప్రధాన విలువలను వివరించారు. రాష్ట్రవ్యాపంగా పలు జట్లు పాల్గొంటున్న ఈ చాంపియన్‌షిప్ శనివారం ముగుస్తుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.సుధారాణి తెలిపారు.

కార్యక్రమంలో డీఈవో పిల్లి రమేష్, రాష్ట్ర వ్యాయామ విద్య పర్యవేక్షణ అధికారి మహబూబ్ బాషా, అబ్జర్వర్ ఎస్.బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శ్రీనివాస్, కాకినాడ జిల్లా పీఈటీల అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ మాజీ సెక్రటరీలు లంకా జార్జ్, రవిరాజ్, జి.సునీల్‌కుమార్, కె.మంగమ్మ, జీజేఆర్ఎస్ కౌర్, సూరిబాబు, నాగమణి, దీప్తి ఎస్తేర్, డీఎస్ఏ కోచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



అక్కాచెల్లెళ్లు రెజ్లింగ్‌లో మెరిశారు

రాష్ట్ర స్థాయి పోటీల్లో వేట్లపాలెం విద్యార్థులకు బంగారు పతకాలు


బంగారు పతకాలతో సుధీష్ణ (పైన). హారికశ్రీ (కింద)


సామర్లకోట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు జరిగిన రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలేనికి చెందిన అక్కాచెల్లెళ్లు సత్తా చాటారు. కేజీ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న దాసరి సుధీష్ణ అండర్-14 విభాగంలో, పదో తరగతి చదువుతున్న దాసరి హారికశ్రీ అండర్-17 విభాగంలో బంగారు పతాకాలు సాధించారు. డిసెంబరు 8 నుంచి 12వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఏపీ తరపున వీరు పాల్గొంటారని పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు యార్లగడ్డ బంగార్రాజు శుక్రవారం విలేకరులకు తెలిపారు. విద్యార్థులకు, వారి విజయానికి తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, పాఠశాల హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయులకు పలువురు అభినందనలు తెలిపారు. సుధీష్ణ, హారికశ్రీ ప్రతిభ కనబర్చడంలో విశేష కృషి చేసిన వ్యాయామోపాధ్యాయుడు యార్లగడ్డ బంగార్రాజు, పీఈటీ ఎండీ ఇబ్రహీంలను కూడా అభినందించారు.

అనుమానం పెనుభూతమై...

కత్తితో భార్య పీక కోసిన భర్త
అనంతరం పురుగులమందు తాగి పీక కోసుకుని ఆత్మహత్య
కాకినాడ జిల్లా తూరంగిలో ఘటన


రాజేష్ మృతదేహం


కాకినాడలో చికిత్స పొందుతున్న దేవి

కాకినాడ రూరల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): భార్యపై అనుమానంతో కత్తితో పీక కోసి అనంతరం భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం తూరంగిలో జరిగింది. ఇంద్రపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చీపురుపల్లి దేవి (34), చీపురుపల్లి రాజేష్(36) దంపతులు. 13ఏళ్ల కుమార్తె, 8ఏళ్ల కొడుకుతో కలిసి కర్ణాటకలోని సింధునూరులో నాలుగేళ్లుగా నివసిస్తున్నారు. ఇటీవల దీపావళి పండుగకు కాకినాడ జిల్లా తూరంగిలోని అత్తారింటికి వచ్చారు. భర్త తన సొంతూరు కాజులూరు మండలం శీల వెళ్లాడు. ఈనెల 4న దేవి అక్క కొడుకు, చెల్లితో కలిసి కాకినాడ కుళాయిచెరువు పార్కుకు వెళ్లారు. అక్కడ దేవి తనకు బావ వరసున్న వ్యక్తితో మాట్లాడుతుండగా ఆమె మరిది చూసి తన అన్న రాజేష్‌తో చెప్పాడు. దీంతో శుక్రవారం శీల నుంచి తూరంగి ఏఎస్ఆర్ కాలనీలోని అత్తారింటికి బియ్యంమూటను తీసుకొచ్చిన రాజేష్ భార్యను ఆ విషయంపై నిలదీశాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం పెరగడంతో తన వద్ద ఉన్న కత్తితో పీకపై కోశాడు. అనంతరం రాజేష్ రాత్రి 7గంటల సమయంలో తాళ్లరేవు మండలం పటవల పొలాల్లోకి వెళ్లి పురుగులమందు తాగి అనంతరం తన వద్ద ఉన్న కత్తితో పీక కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై కోరంగి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేశారు. దేవికి పీక వద్ద నుంచి భుజంవరకూ తీవ్రమైన గాయం కావడంతో ఆమె తల్లి వెంటనే కాకినాడ జీజీహెచ్‌కు తరలించింది. ప్రస్తుతం చికిత్స పొందుతుందని, ఆమె స్టేట్‌మెంట్ ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఇంద్రపాలెం ఎస్ఐ వీరబాబు పేర్కొన్నారు. దేవి తండ్రి కుడుపూడి వీరవెంకటసత్యనారాయణ కాకినాడ కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగి. ఆయనకు ముగ్గురు కుమార్తెలుండగా దేవి మూడో సంతానం.

'ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని

సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్'


అమలాపురంలో మాట్లాడుతున్న సాయిశ్రీనివాస్

అమలాపురం టౌన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశామని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు లంకలపల్లి సాయిశ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్‌పై రివ్యూ పిటిషన్ వేసేవిధంగా చొరవ చూపాలని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. విద్యారంగ సమస్యలపై శుక్రవారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, అల్లవరం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వీసు రూల్స్ పరిష్కరించి పదోన్నతులు కల్పించాలన్నారు. 11వ పీఆర్సీ బకాయిలతో పాటు ఇతర బకాయిలను చెల్లించాలన్నారు. తక్షణం 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30శాతం ఐర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2027లో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫ్యాప్టో పక్షాన శాసన మండలిలలో ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని వినిపించే వారిని ఎన్నుకోవాలని కోరారు. ఆయన వెంట ఎస్టీయూ జిల్లాశాఖ అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సరిదే సత్యపల్లంరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నాగిరెడ్డి శివప్రసాద్, మండలశాఖల ప్రతినిధులు నంద్యాల గురునాయుడు, రత్నంరాజు, తోట బాలకృష్ణ, యాళ్ల జ్యోతికుమార్, ప్రభాకర్, కోలా వెంకటశ్రీనివాస్, రాజేష్, చిన్నం రాంబాబు, శ్యామలరావు, దివాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రంజిత మృతిపై 5 బృందాలతో దర్యాప్తు

రామచంద్రపురంలో సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కోనసీమ జిల్లా ఎస్పీ


విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌మీనా

రామచంద్రపురం (ద్రాక్షారామ), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో మృతిచెందిన మైనరు బాలిక రంజిత మృతిపై అన్నికోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. శుక్రవారం రామచంద్రపురం త్యాగరాజ నగర్‌లో రంజిత మృతి చెందిన గదిని, పరిసరాలను ఎస్పీ పరిశీలించారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. కేసు దర్యాప్తు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు ముమ్మరంగా చేస్తున్నామన్నారు. డీఎస్పీ రఘువీర్ ఆధ్వర్యంలో 5 బృందాలతో దర్యాప్తు జరుగుతుందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం జరిగిందని, ఫోరెన్సిక్ పరిశీలనకు నమూనాలు పంపడం జరిగిందన్నారు. సాంకేతిక ఆధారాల కోసం ఎదురుచూస్తున్నామని వాటితో పాటు వివిధ కోణాల్లో లభించిన ఆధారాలను విశ్లేషణ జరిపి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. బాలిక తల్లితండ్రులు వ్యక్తంచేసిన అనుమానాలు కూడా పరిగణలోకి తీసుకుని దర్యాప్తు జరుగుతుందన్నారు. అంతకుముందు సంఘటనా స్థలాన్ని ఎస్పీ పరిశీలించారు. రంజిత మృతి చెందిన గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. సమీపంలో ఉన్న ఇంటి యజమాని కుటుంబ సభ్యులతో ఘటకు సంబంధించిన విషయాలపై ఆరా తీశారు.

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

మరో ఇద్దరికి తీవ్రగాయాలు


ప్రమాదానికి గురైన యువకుడు


మోటార్‌సైకిల్

నిడదవోలు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రోజువారీ కోత మిషన్‌పై పనిచేసే ముగ్గురు యువకులు తెల్లవారుజామున టిఫిన్ చేసేందుకు బయటకు వచ్చి బ్రిడ్జి డివైడర్‌ను ఢీ కొనడంతో ఒకరు మృతిచెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన సమిశ్రగూడెం బ్రిడ్జిపై శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం మల్లవరం మార్కొండపాడుకు చెందిన యువకులు మోటారుసైకిల్‌పై విజ్జేశ్వరం వెళ్లి తిరిగివస్తుండగా సమిశ్రగూడెం ఓవర్ బ్రిడ్జిపై డివైడర్‌ను ఢీకొన్నారు. ఈ సంఘటనలో చాగల్లు మండలం మార్కొండపాడుకు చెందిన నామన కోట సత్యనారాయణ (సత్తిపండు) (28) సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. మల్లవరానికి చెందిన నాగిరెడ్డి మంగేష్కర్, అరిగెల సాయిదుర్గ గాయాలపాలయ్యారు. గాయపడిన నాగిరెడ్డి మంగేష్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమిశ్రగూడెం ఏఎస్ఐ చిన్నయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తీవ్రంగా గాయపడిన మంగేష్కర్, సాయిదుర్గను మెరుగైన వైద్యసేవల నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో మృతుడు, గాయపడిన ఇద్దరు యువకులు అవివాహితులే.

సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో వ్యక్తి మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన


ఆసుపత్రిలో రోధిస్తున్న కుటుంబసభ్యురాలు

సామర్లకోట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన మలిరెడ్డి భూచక్రం (60) శుక్రవారం రాత్రి సామర్లకోట ఆసుపత్రిలో మృతిచెందాడు. ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల కింది స్థాయి సిబ్బంది అరకొర వైద్యం చేయడంతో భూచక్రం మరణించాడని అతడి బంధువులు సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రాత్రి ఆందోళనకు దిగారు. స్థానిక వేణుగోపాల స్వామి గుడి ప్రాంతానికి చెందిన మలిరెడ్డి భూచక్రం గుండెల్లో నొప్పి వస్తుందని శుక్రవారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా డాక్టర్ లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది డ్యూటీ డాక్టర్ ఫోన్‌లో చెప్పిన సమాచారంతో ఒక ఇంజెక్షన్ చేయగా నొప్పి మరింత పెరిగింది. దీంతో మరో ఇంజెక్షన్ చేసే ప్రయత్నంలో భూచక్రం మృతిచెందినట్టు సమాచారం. దీంతో మృతుడి బంధువులు డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

అంబాజీపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వాకలగరువు పుష్కరఘాట్ వద్ద సుమారు 40 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఈనెల 4న లభ్యమైన విషయం తెలిసిందే. ఈ మృతదేహాన్ని గుర్తించి ఎస్ఐ కె.చిరంజీవి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని 72 గంటల పాటు మార్చురీలో ఉంచి అన్ని పోలీస్‌స్టేషన్లకు, సోషల్‌మీడియాలో సమాచారాన్ని అందించారు. అయితే బంధువులు, కుటుంబ సభ్యులు ఎవ్వరూ రాకపోవడంతో పోలీసులు అంబాజీపేట నాగాబత్తుల సాహేబ్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ నాగాబత్తుల వెంకటసుబ్బారావుకు సమాచారం అందించారు. దీంతో పోలీసుల సమక్షంలో అమలాపురం మున్సిపల్ కైలాస భూమిలో శుక్రవారం సాయంత్రం అనాథ శవానికి అంత్యక్రియలు కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగాబత్తుల సుబ్బారావు ట్రస్టు తరుపున గతంలో పది మందికి పైగా అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావును పలువురు అభినందించారు.


అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు

కర్నూలు లీగల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలలో అవినీతికి పాల్పడిన అధికారులపై కొరడా ఝుళిపిస్తూ రాష్ట్ర ఉప లోకాయుక్త పి.రజని ఆదేశాలు జారీ చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు, కాతేరు, హుకుంపేట, పిడింగొయ్యి గ్రామ పంచాయతీలలో నిధుల దుర్వినియోగం, అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలకు సంబంధించి 2020-2024లో లోకాయుక్తకు రెండు ఫిర్యాదులు వచ్చాయి. మచిలీపట్నానికి చెందిన జె.శ్రీనివాసగౌడు దాఖలు చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర ఉప లోకాయుక్త ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామాలకు చెందిన అధికారులు కేపీ చంద్రశేఖర్, పి.సురేష్‌బాబు, బి.రామశ్రీనివాస్, డి.విజయరాజుతో పాటు మరి కొందరిపై ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ మేరకు రాష్ట్ర లోకాయుక్త ప్రభుత్వా నికి నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత లోకా యుక్త పదవీ ఖాళీగా ఉండడంతో ఉప లోకా యుక్త రజని కేసును విచారించారు. సదరు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్టు ప్రభుత్వం ఉప లోకాయుక్తకు తెలియజేసింది. ఇతర అధికారులైన రామ ప్రసాద్‌రావు, బెన్హర్ ఎడ్వర్డ్, రామ్మోహన్‌రావు, మహేశ్వరప్రతాప్, శ్రీనివాసరావు, సుభాషిణిపై కూడా చర్యలు తీసుకున్నట్టు ప్రభుత్వం ఉప లోకాయుక్తకు తెలియజేసింది.

చిట్టీల వ్యాపారి ఆత్మహత్య


బాల్యా (ఫైల్)

ఎటపాక, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): చిట్టీల వ్యాపారి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం అల్లూరి జిల్లా ఎటపాక గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎటపాకకు చెందిన భూక్యా బాల్యా (60) కొంతకాలంగా తెలంగాణలోని భద్రాచలంలో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ముందుగా చిట్టీలు పాడుకుని నగదు తీసుకున్న సభ్యులు తిరిగి నగదు చెల్లించకపోవడం, మిగతా సభ్యులు కూడా బాల్యాపై ఒత్తిడి తెచ్చారు. సుమారు రూ.5కోట్ల వరకు చిట్టీల నగదు వసూలు అవ్వక అప్పులతో నష్టపోయాడు. ఈ క్రమంలో మానసికంగా కుంగిపోయి ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. చికిత్స పొందుతూ బాల్యా మృతిచెందాడు. అతడి కుమారుడు కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ అప్పలరాజు కేసు నమోదు చేశారు.

కాలువలో వ్యక్తి మృతి

గండేపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు సమీపంలో ఉన్న పోలవరం కాలువలో వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండేపల్లి మండలం ఉప్పలపాడుకు చెందిన యడాల దుర్గాప్రసాద్ (21) ఈనెల 5న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు గురువారం గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఉదయం తాళ్లూరు సమీపంలో పోలవరం కాలువలో గుర్తు తెలియని మృతదేహం ఉందని సమాచారం రావడంతో వెళ్లిచూడగా దుర్గాప్రసాద్ మృతదేహంగా గుర్తించారు. దుర్గాప్రసాద్ కాలువలో కాలు జారి పడిపోయి ఉండొచ్చని వారు ఫిర్యాదు ఇవ్వడంతో గండేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏలేరులో తగ్గుతున్న నీటి నిల్వలు

ఏలేశ్వరం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని ఏలేరు జలాశయంలో నీటి నిల్వలు తుఫాను తర్వాత తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం ఎగువ ప్రాంతం నుంచి 1375 క్యూసెక్కుల నీరు వచ్చింది. గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రాజెక్టులో 86.56 మీటర్లస్థాయిలో 24.11 టీఎంసీల నీటిని నిల్వ చేసే అవకాశం ఉంది. 85.58 మీటర్ల స్థాయిలో 22.12 టీఎంసీలు నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. దిగువ ప్రాంతానికి 1200 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ నుంచి విశాఖపట్నంకి 175 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

కాకినాడ

హాకీ స్టిక్స్, బాల్స్ అందజేత



కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): హాకీ ఇండియా శత జయంతిని జిల్లా క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ టర్ఫ్ కోర్టులో శుక్రవారం నిర్వహించారు. కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జీ ఆధ్వర్యంలో స్కూళ్లలోని ప్లేయర్లు, పీడీలు, పీఈటీలకు 100 హాకీ స్టిక్స్ 100 బాల్స్‌ను డీఈవో, ఏపీ హాకీ సంయుక్త కార్యదర్శి రవిరాజు అందజేశారు.



కాకినాడ సాలిపేట బాలికోన్నత పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ రూరల్ రమణయ్యపేటలో బంకించంద్ర చటర్జీ చిత్రపటంతో పాటు మహనీయుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ



కరపలో వందేమాతరం ఆలపిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు



మరిడమ్మకు స్వర్ణ పుష్పార్చన

పెద్దాపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మరిడమ్మ అమ్మవారికి శుక్రవారం స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. సహాయ కమిషనరు కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

స్వాతంత్ర్య కాంక్ష రగిల్చిన వందేమాతరం

150 వసంతాల వేడుకలో కలెక్టర్ షాన్‌మోహన్

జిల్లా అంతటా వందేమాతరం సామూహిక గీతాలాపన



కాకినాడ రూరల్ రమణయ్యపేట ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పుష్పమాల వేస్తున్న కమాండెంట్ నాగేంద్రరావు

పిఠాపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): భారతీయుల్లో వందేమాతరం గీతం స్వాతంత్ర్య కాంక్ష రగిల్చిందని, ఆ గీతం స్ఫూర్తితో ఎందరో పోరాటంలో పాల్గొన్నారని కలెక్టర్ షాన్‌మోహన్ పేర్కొన్నారు. వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ వందేమాతరం గీతాన్ని ఆలపించారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జనసేన, బీజేపీ ఇన్‌చార్జిలు మర్రెడ్డి శ్రీనివాసరావు, గండి కొండలరావు, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, పాడా ఏపీడీ వసంతమాధవి, ఎంఈవోలు శ్యాంబాబు, నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ క్రైం (ఆంధ్రజ్యోతి): వందేమాతరం గీతం దేశ భక్తి, స్ఫూర్తికి ప్రతీక అని ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో వందేమాతరం 150 వసంతాల వేడుక నిర్వహించారు. భరతమాత చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటయోధులకు ఈ గీతం మనోబలాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాస్, పెద్దాపురం ఎస్‌డీపీవో డి.శ్రీహరిరాజు, ఏఆర్ డీఎస్పీ వి.శ్రీహరిరావు, కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

జీజీహెచ్ (కాకినాడ) (ఆంధ్రజ్యోతి): జీజీహెచ్ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న వారంతా ప్రజలకు సేవ చేయడం ద్వారా దేశ సేవ చేస్తున్నట్టేఅన్నారు. అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ కోమల, డీసీఎస్ఆర్ఎంవో డాక్టర్ మోహర్, నర్సింగ్ సూపరింటెండెంట్ కల్పనామౌళి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సిటీ (ఆంధ్రజ్యోతి): వందేమాతరం గీతం దేశభక్తికి ప్రతీకగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉత్తేజపరిచిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సాలిపేట బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన వందేమాతరం జాతీయ గీతం 150 వసంతాల వేడుకలో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీఈవో రమేష్, ఎంఈవో సుబ్బారావు, కేవీవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ వందేమాతరం ఆలపించారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ (కాకినాడ) (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ కార్యాలయంలో మేనేజరు సీతారాం అధ్యక్షతన ఇన్‌చార్జి కమిషనరు కేటీ సుధాకర్ ఉద్యోగులతో కలిసి వందేమాతరం ఆలపించారు. ఎస్ఈ పి.వెంకటరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, అకౌంటెంట్ రామశాస్త్రి, డీసీపీ కృష్ణారావు పాల్గొన్నారు.

సర్పవరం జంక్షన్ (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో దేశభక్తి ఉద్యమ చైతన్యాన్ని నింపి స్వాతంత్ర్య పోరాటంలో బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం కీలకపాత్ర పోషించిందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. శుక్రవారం రమణయ్యపేటలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో పసుపులేటి సతీష్ ఆధ్వర్యంలో బంకించంద్ర చిత్రపటంతో పాటు గాంధీజీ, అబ్దుల్‌కలాం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎంఈవో-1 తుమ్మల సత్యరంగారావు, సూపరింటెండెంట్ భీమ శంకరం, ఏపీవో గణేష్, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరప (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. బంకించంద్ర చటర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో జటావల్లభుల శ్రీనివాస్, ఎంఈవోలు కొప్పుల బులికృష్ణవేణి, పత్తి సత్యనారాయణ, ఏవో బీఎల్ నరసింహం, పంచాయతీ రాజ్, హౌసింగ్ ఏఈలు గండ్రేటి శైలజ, పెండెం నాగేష్, జూనియర్ అసిస్టెంట్ ఎంబీఎస్ రామలక్ష్మి, టైపిస్ట్ కార్తీక్ పాల్గొన్నారు.

గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలులో మాధురి విద్యాలయలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. చైర్మన్ కడారి తమ్మయ్యనాయుడు, డైరెక్టర్ సీతాదేవి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో వందేమాతరం ఆలపించారు. తహసీల్దారు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు రామకుమార్, డిప్యూటీ తహసీల్దారు సౌజన్య, ఆర్ఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వందేమాతరం గీతాలాపన చేశారు. ఎంఈవోలు వై.శివరామకృష్ణయ్య, పట్టపగలు పుల్లయ్య, జిల్లా మానవహక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట కమిషనరు శ్రీవిద్య, సిబ్బంది, రైల్వేస్టేషన్‌లో సూపరింటెండెంట్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్ఐ, ఆర్పీఎఫ్ ఎస్ఐ, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది, పోలీస్ స్టేషన్ వెలుపల సీఐ కృష్ణభగవాన్, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు ఆధ్వర్యంలో సిబ్బంది వందేమాతరం ఆలపించారు.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల అధ్యక్షుడు పంపన శేషగిరి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కుతుకుడుమిల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వందేమాతరం గీతం ఆలపించారు. బీజేపీ సీనియర్ నేత మేడసాని వరలక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు రవణం సుబ్రహ్మణ్యం, జి.గౌరీ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొత్తపల్లి మండలం కుతుకుడుమిల్లిలో విద్యార్థులకు స్వీట్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న బీజేపీ నేతలు



ఆర్థిక సహాయం అందజేస్తున్న కొండబాబు

మత్స్యకారులకు ఆర్థిక సహాయం అందజేత

కాకినాడ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సముద్ర జలాల్లో చిక్కుకుని శ్రీలంక నేవీ నిర్బంధం నుంచి విడుదలైన కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఆప్కాఫ్ అందించిన ఆర్థిక సహాయం చెక్కులను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శుక్రవారం అందజేశారు. మత్స్య శాఖ జిల్లా అధికారి వి.కృష్ణారావు, అభివృద్ధి అధికారి జి.గోపి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు బలసాడి రంగారావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, కామాడి మాతరాజు తదితరులు పాల్గొన్నారు.

'ప్రపంచ గతిని మార్చిన అక్టోబరు విప్లవం'

పెద్దాపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): అక్టోబరు విప్లవం ప్రపంచ గతిని మర్చిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ పేర్కొన్నారు. రష్యా విప్లవ దినోత్సవం, సీపీఎం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నీల పాల సూరిబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్, సిరిపురపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, గరగపాటి పెంటయ్య, మహాపాతిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో వందేమాతరం గీతాలాపన...



గొల్లప్రోలు మాధురి విద్యాలయలో...



సామర్లకోటలోని అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో...

క్షేత్ర స్థాయి పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన

పిఠాపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్షేత్ర స్థాయి పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పర్యటనలు ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వారు పర్యటనకు వెళ్లే బస్సును శుక్రవారం కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. బేటీ బచావో-బేటీ పడావోలో భాగంగా విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థల వద్దకు తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామని ఆయన చెప్పారు. ఉమర్ ఆలీషా ఉద్యానవనం, ఎంపీడీవో, రూరల్ పోలీసుస్టేషన్, ఉపాధి, ఐసీడీఎస్, పాడా కార్యాలయాలు, అర్బన్ హెల్త్ సెంటర్లకు విద్యార్థులను తీసుకెళ్లగా ఆయా అధికారులు అక్కడి పరిస్థితులపై అవగాహన కల్పించారు.



క్షేత్ర స్థాయి పర్యటన బస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, ఎంఈవో శ్యాంబాబు, వ్యవసాయ శాఖ ఏడీ స్వాతి, ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ఎస్‌కే దుర్గాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.

'క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవాలి'

కరప, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ సూచించారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా నడకుదురులో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగానే గుర్తించే స్ర్కీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ద్వారా వ్యాధి నిర్ధారణ అవుతుందన్నారు. అనంతరం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కేవీ సుబ్బరాజు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రభాకర్, జిల్లా ఎన్‌సీడీ నోడల్ అధికారి డాక్టర్ వి.అరుణ, కరప పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఏంజెలినా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌పై విజయం-స్ర్కీనింగ్‌తో సాధ్యమని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఇందిరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ బత్తుల జయరామ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కరపలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌వో, వైద్య-ఆరోగ్య శాఖ సిబ్బంది

ఘనంగా హాకీ శత జయంతి

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): హాకీ శత జయంతి వేడుకలను కాకినాడ జిల్లా క్రీడా మైదానంలోని ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్‌లో శుక్రవారం నిర్వహించారు. సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వి.సతీష్‌కుమార్, సానా సతీష్ ఫౌండేషన్ అధ్యక్షుడు హరీష్ పాల్గొన్నారు. తొలుత ధ్యాన్‌చంద్ విగ్రహానికి పుష్పమాలలు వేసి హాకీ పోటీలను ప్రారంభించారు. పాల్గొన్న రెండు జట్ల క్రీడాకారులకు సానా సతీష్ ఫౌండేషన్ చైర్మన్ హరీష్ క్రీడా దుస్తులు స్పాన్సర్ చేశారు. క్రీడా రంగానికి ఆయన చేస్తున్న సేవలకు గాను సత్కరించారు. ఏపీ హాకీ జాయింట్ సెక్రెటరీ వి.రవిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హాకీ కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.





ఆలయ శిఖర ప్రతిష్ఠ చేస్తున్న రాజీవన్ తంత్రి, కేరళ పండితులు

వైభవంగా అయ్యప్పస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శబరిమలలో అయ్యప్ప దిగి వచ్చి కాకినాడలో ప్రతిష్ఠితుడయ్యాడా అనిపించింది. భానుగుడి రిజర్వు పోలీస్ లైన్లో గల అయ్యప్పస్వామి ఆలయ పునః ప్రతిష్ఠను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆ ప్రాంగణంలోనే వారాహి, కామాక్షి అమ్మవార్లతో పాటు దత్తాత్రేయుడు, షిర్డిసాయినాథుడు, భక్తులు స్వయంగా అభిషేకించుకునేలా స్ఫటిక శివలింగాలను ప్రతిష్ఠించారు. కేరళలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రధానార్చకులైన రాజీవన్ తంత్రి, బహదత్తం తంత్రి ఆధ్వర్యంలో మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో కేరళ నుంచి వచ్చిన పండితులు, రాష్ట్రంలోని వేద పండితుల ప్రత్యేక మంత్రోచ్చారణలతో ప్రతిష్ఠ నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులతో పాటు వేలు గురుస్వామి, నాట్యాచార్య కృష్ణకుమార్, ఆలయ పునః ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ పిల్లి కృష్ణ కల్యాణ్, సభ్యులు మోహర్, రమణ, శివరామకృష్ణ, సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. తొలిసారి మహాబ్రహ్మ కలశాభిషేకం, 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మహా కుంభాభిషేకాలను శాస్త్రోక్తంగా జరిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. నగర ప్రముఖులు, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారులు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.

'స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి'

పిఠాపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పిఠాపురం బైపాస్‌లోని రైస్‌మిల్లర్స్ కల్యాణ మండపంలో రెండో రోజైన శుక్రవారం మండలంలోని మరో 12 గ్రామాలకు చెందిన జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో ఎంపీతో పాటు డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు సమావేశమయ్యారు. గ్రామాల వారీగా ఐదుగురు సభ్యులతో కమిటీల ఏర్పాటుకు అభిప్రాయాలు సేకరించారు. జనసేన ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టించి పనిచేసిన వారందరికీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తగిన రీతిలో గుర్తింపు ఇస్తారని ఎంపీ చెప్పారు. కమిటీల ఏర్పాటు తర్వాత వారందరితో పవన్ నేరుగా టచ్‌లో ఉండి ఎప్పటికప్పుడు జరుగుతున్న పరిణామాలు తెలుసుకుంటారని తెలిపారు. త్వరలోనే పట్టణ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జన సైనికులు, వీర మహిళలు, నాయకుల అభిప్రాయాలను పవన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.



పిఠాపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

బసివిరెడ్డి సత్రం దుకాణ సముదాయాలు తిరిగి లీజుదారులకే

ఎమ్మెల్యే చినరాజప్ప సిఫార్సు

సామర్లకోట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గడియార స్తంభం ఎదురుగా శిథిలావస్థకు చేరిన కొవ్వూరి బసివిరెడ్డి సత్రం యాజమాన్యంలో గల దుకాణ సముదాయాలను కూలదోసి పునర్నిర్మాణం చేసిన అనంతరం పాత లీజుదారులకే అప్పగించేం దుకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప దేవదాయ శాఖ అధికారులకు సిఫార్సు చేశారు. శుక్రవారం దేవదాయ శాఖ డీసీ డీఎల్వీ రమేష్‌బాబు, డీఈ ఉదయ్‌భాస్కర్, సత్రం ఈవో కాట్నం జగన్మోహన్‌శ్రీనివాస్, స్థపతి, ఇంజనీరింగ్ అధికారులు సత్రం దుకాణ సముదాయాలను పరిశీలించారు. పరిస్థితి ప్రమాదకరంగానే ఉందని, తక్షణం కూల్చివేసి పునర్నిర్మాణం చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించారు. ఎమ్మెల్యేతో పాటు టీడీపీ నేతలు రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి సమీక్షించారు. ఎమ్మెల్యే చినరాజప్ప సిఫార్సుల మేరకు దుకాణ సముదాయాలను పునర్నిర్మాణం అనంతరం పాత లీజుదారులకే అప్పగించేందుకు ప్రభుత్వం దృష్టికి నివేదిక అందజేస్తామని చెప్పారు.

పట్టుగూళ్ల మార్కెట్ భవనాలు పూర్తి చేయాలి

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశం

గొల్లప్రోలు రూరల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పట్టుపరిశ్రమల కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిన పట్టుగూళ్ల విక్రయ కేంద్రం (మార్కెట్) భవనాలను తక్షణం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. భవనాలు దీర్ఘకాలంగా పూర్తికాని విషయాన్ని పట్టు రైతులు పవన్ దృష్టికి తీసుకువెళ్లారు. డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతో పట్టు పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గీతారాణి శుక్రవారం అసంపూర్తిగా ఉన్న భవనాలను పరిశీలించారు. సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బందితో కొలతలు తీసుకుని పూర్తి చేసేందుకు ఎన్ని నిధులు అవసరమవుతాయో పరిశీలన జరిపారు. భవనాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని గీతారాణి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీసు నెం :20/2025, తేది:06.11.2025

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ (MGNREGS) కార్యక్రమం క్రింద మండలములోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనులకొరకు **పదార్థాలు / నైపుణ్యము కలిగిన మరియు అర్థనైపుణ్యము కలిగినకార్మికులు/యంత్రాలు** సరఫరాచేయుటకు మూసివేసిన సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.

టెండర్ షెడ్యూలు జారీ తేదీలు: 10.11.2025 నుండి 17.11.2025 వరకు సాయంత్రం 5.00 గంటలవరకు - ఎం.పి.డి.ఓ కార్యాలయం, సామర్లకోట మండలములో.

టెండర్ షెడ్యూలు స్వీకరణకుచివరి తేదీ: 18.11.2025 మధ్యాహ్నం 2.00 గంటల వరకు

బిడ్స్ సమర్పణకు చివరి తేదీ: 18.11.2025 మధ్యాహ్నం 5.00 గంటల వరకు

టెండర్లు తెరవడం: 19.11.2025 ఉదయం 11.00 గంటలకు

టెండర్ షెడ్యూలు ధర: రూ.2000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. అలాగే, కాంట్రాక్ట్ ఇవ్వక ముందే ఎప్పుడైనా టెండరు ప్రక్రియను రద్దుచేసే అధికారము వారికి ఉంది. ఈ చర్యవల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి అనిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి
మండల ప్రజాపరిషత్, సామర్లకోట మండలము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయతీరాజ్ శాఖ

సంక్షిప్త టెండర్ నోటీసు నెం :22/2025, తేది:06.11.2025

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ (MGNREGS) కార్యక్రమం క్రింద మండలములోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన పనులకొరకు **పదార్థాలు / నైపుణ్యము కలిగిన మరియు అర్థనైపుణ్యము కలిగినకార్మికులు/యంత్రాలు** సరఫరాచేయుటకు మూసివేసిన సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి.

టెండర్ షెడ్యూలు జారీ తేదీలు: 10.11.2025 నుండి 17.11.2025 వరకు సాయంత్రం 5.00 గంటలవరకు - ఎం.పి.డి.ఓ కార్యాలయం, పెద్దాపురం మండలములో.

టెండర్ షెడ్యూలు స్వీకరణకుచివరి తేదీ: 18.11.2025 మధ్యాహ్నం 2.00 గంటల వరకు

బిడ్స్ సమర్పణకు చివరి తేదీ: 18.11.2025 మధ్యాహ్నం 5.00 గంటల వరకు

టెండర్లు తెరవడం: 19.11.2025 ఉదయం 11.00 గంటలకు

టెండర్ షెడ్యూలు ధర: రూ.2000/-

టెండర్ ఆమోదించే అధికారి ఏదైనా టెండర్ లేదా అన్ని టెండర్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. అలాగే, కాంట్రాక్ట్ ఇవ్వక ముందే ఎప్పుడైనా టెండరు ప్రక్రియను రద్దుచేసే అధికారము వారికి ఉంది. ఈ చర్యవల్ల ప్రభావిత బిడ్డర్ లేదా బిడ్డర్లపై ఎటువంటి బాధ్యత లేదా వారికి అనిర్ణయానికి గల కారణాలు తెలియజేయాల్సిన బాధ్యత టెండర్ ఆమోదించే అధికారికి ఉండదు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి
మండల ప్రజాపరిషత్, పెద్దాపురం మండలము

ప్రభుత్వ కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన

జగ్గంపేట, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలల హక్కులు వారోత్సవాలు–2025లో భాగంగా జగ్గంపేట మండలంలో స్కూల్ విద్యార్థిని,విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహనా కార్యక్రమం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని బాలల హక్కుల వారోత్సవాలను ప్రారంభించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు ప్రభుత్వ కార్యక్రమాలపై సీడీపీఓ పూర్ణిమ, డీసీపీవో వెంకట్ అవగాహన కల్పించారు. ఎంఈవో స్వామి, సూపరవైజర్‌లు సునీత, అమ్మాజీ, బుసమ్మ, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

దేశభక్తి గీతాన్ని ప్రతిపౌరుడు ఆలపించాలి

● ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్



రంపచోడవరం, నవంబర్ 7 (ఆంధ్రజ్యోతి): దేశభక్తి గీతాన్ని ప్రతిపౌరుడు ఆలపించాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ అన్నారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వివిధశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పి.అంతబేద్కర్, ఎస్‌డీపీవో సాయి ప్రశాంత్, ఏపీవో(జీ) డీఎన్వీ రమణ, డిప్యూటీ డైరక్టర్ రుక్మాండయ్య, ఈఈ ఐ.శ్రీనివాసరావు, ఏడీఏంహెచ్‌వో సరిత, తహశీల్దారు బాలాజీ, డీఎల్‌డీవో కోటేశ్వరరావు, దేవదానం, ఎంపీడీవో వై.రాజు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తినిచ్చింది వందేమాతరమే

చింతూరు(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది. వందేమాతర గీతమేనని చింతూరు ఏఎస్పీ హేమంత్ పేర్కొన్నారు. వందేమాతర గీతానికి 150ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో పోలీసుస్టేషను ఆవరణలో శుక్రవారం విద్యార్థులచే వందేమాతర గీతం ఆలపింపజేశారు. కార్యక్రమంలో సీఐ గోపాలకృష్ణ, ఎస్‌ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఏఎస్పీ హేమంత్‌ని ఆయుర్వేద నిపుణుడు జమాల్‌ఖాన్, ప్రిన్సిపల్ రత్నమాణిక్యంలు శాలువాతో సన్మానించారు. జమాల్‌ఖాన్‌ని కళాశాల ప్రిన్సిపల్ నేతృత్వంలో సన్మానించారు. ఇక చింతూరు సెంటరులో నిర్వహించిన వందేమాతర కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌దొర, తహ సీల్దార్ సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.

మోతుగూడెం(ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి జి.మోహన్, పోలీస్‌స్టేషన్ వద్ద మోతుగూడెం ఎస్‌ఐ ఎస్‌కే సాదిక్ ఆధ్వర్యంలో, డీఏవీ పాఠశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సచివాలయం ఉద్యోగులు సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ఏ పార్టీ, సిబ్బంది, ఉపాధ్యాయులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, ఆయుర్వేద వైద్యులు రఫీ, జిల్లా పరిషత్, ప్రధానోపాధ్యాయులు సామ్సన్, వైద్యాధికారి అవినాష్, పోలీస్‌స్టేషన్లో జరిగిన కార్యక్రమానికి సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెట్ లలితకుమార్, ఏఎస్‌ఐ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక(ఆంధ్రజ్యోతి) వందేమాతరం గేయం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎస్‌ఐ గుంటుపల్లి అప్పలరాజు పేర్కొన్నారు. శుక్రవారం వందేమాతర గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాలతో పోలీసులు సామూహిక గీతాలాపన చేశారు.

కూనవరం(ఆంధ్రజ్యోతి):మండలంలోని కోతులుగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆసుపత్రి సూపరిటెండెంట్ మహేష్ బాబు ఆసుపత్రి సిబ్బందితో ఈ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్.సి. తేజ, హెడ్ నర్స్ బీ.బొజ్జి, స్టాఫ్ నర్సులు ఎం.దుర్గమ్మ, వై.అనసూర్య, ల్యాబ్ టెక్నిషియన్లు, నగేష్, దేవిప్రసన్న, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌పురం(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తి నిచ్చింది వందేమాతర గీతమని వీఆర్‌పురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజయ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎరువుల షాపు తనిఖీ

దేవీపట్నం, నవంబరు 7(ఆంధ్రజ్యోతి):మండలంలో ఇందుకూరుపేట గ్రామంలో నారాయణ ఫెర్టిలైజర్‌ను వ్యవసాయశాఖ అధికారి కె.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఎరువుల నాణ్యత ప్రమాణాల కోసం రెండు రకాల ఎరువుల నమూనాలు సేకరించారు. ఎరువుల నిల్వ 12.5 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు గుర్తించామన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకొని కొనుగోలు చేయాలన్నారు.

'ఎంఈవో తాతబ్బాయి దొర మృతి తీరని లోటు'



వై.రామవరం, నవంబరు 7(ఆంధ్రజ్యోతి):వై.రామవరం మండల విద్యాశాఖాధికారి కె.తాతబ్బైదొర మృతి తీరని లోటని ఎంపీడీవో బాపన్న దొర, ఇతర శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాతబ్బాయిదొర గురువారం మండల ఎగువ ప్రాంతమైన దారగడ్డ, గుర్తేడు పాఠశాలల పర్యవేక్షణ విధులు పూర్తిచేసుకుని తిరుగు ప్రయాణంలో రంపచోడవరం మండలం పెద్దగెడ్డాడ వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఆయన మృతి చెందారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలకు గోకవరం మండలంలోని స్వగ్రామానికి అధికారులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తన చిరకాల స్నేహితుడైన తాతబ్బాయిదొర ఆకస్మిక మరణం తనకు కలచి వేసిందని ఎంపీడీవో బాపన్నదొర ఆవేదన చెందారు.

తాతబ్బాయిదొర మృతికి సంతాపం

రంపచోడవరం(ఆంధ్రజ్యోతి): గురువారంరాత్రి కారు ప్రమాదంలో మృతి చెందిన వై.రామవరం మండల విద్యాశాఖాధికారి తాతబ్బాయిదొర మృతిపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి సంతాపం తెలిపారు. స్నేహశీలి, మృదుస్వభావి అందరితో అన్యోన్యంగా ఉండే తాతబ్బాయిదొర మృతిపై వివిధ ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.



టీడీపీ సీనియర్ నాయకుడు భద్రరావు మృతి

ఎటపాక, నవంబరు7(ఆంధ్రజ్యోతి): ఎటపాక మండలం టీపీవీడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు వల్లభనేని పెద్ద భద్రరావు (70) శుక్రవారం ఉదయం అనా రోగ్యంతో మృతి చెందారు. ఇటీవల ఆయన అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. ఈక్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పేర్కొన్నారు. ఆయన మృతిపట్ల స్థానిక టీడీపీ నాయకులు పూరేటి వెంకటేశ్వరరావు, బాచినేని మల్లేశ్వరరావు, టీపీవీడు సర్పంచ్‌రాజులు, సత్యనారాయణ సంతాపం తెలిపారు.

ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలి

రంపచోడవరం, నవంబర్ 7(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో తల్లీబిడ్డ మృతికి కారుకులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 10వ తేదీన జరిగే ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలని ఆదివాసీ సం క్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఫోక్సుపేట పంచాయతీ పరిధి లోని గ్రామాలలో పర్యటించి ముట్టడికి రాజకీయాలకు అతీతంగా రావాలని పిలుపునిచ్చారు.

రేపు అటవీ ఉత్పత్తుల స్టాల్

రంపచోడవరం, నవంబర్ 7(ఆంధ్రజ్యోతి): స్థానిక మసీద్ వెనుక ఉన్న పార్కులో ఈ నెల 9వ తేదీన ఆదివారం అటవీ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్ తెలిపారు..

'అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం'

వీఆర్‌పురం, నవంబరు 7(ఆంధ్రజ్యోతి) మండలంలోని సీతంపేటలో రెండురోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు చింతూరు టీడీపీ మండల అధ్యక్షుడు, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ వితరణ అందజేసి అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం మండలంలోని సీతంపేట గ్రామంలోని బాధిత కుటుంబాలను పరామర్శించి నగదు, బియ్యం అందజేశారు.

అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి

అడ్డతీగల, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): విప్లవ స్రవంతి నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా అమరవీరులకు విప్లవ జోహర్లు అర్పిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌టీయూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు పిలుపునిచ్చారు.

'దేశ ఐక్యతకు ప్రతీక వందేమాతరం'



ప్రత్తిపాడు హైస్కూల్లో జెండా చూపుతున్న ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



తొండంగి : వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు

ప్రత్తిపాడు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): వందేమాతరం గీతం రచించబడి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్తిపాడులో శుక్రవారం ఉదయం జడ్పీ హైస్కూల్ వద్ద ఎమ్మెల్యే సత్యప్రభ వందేమాతరం గేయ రచిత బకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వందేమాతర గీత ఆలాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వందేమాతర గేయం భారత దేశ ఐక్యతకు ప్రతీక వంటిదన్నారు. భారతీయులంతా ఏకతాటిపై వచ్చి బ్రిటీష్ నిరంకుశ పాలనను ఎదురించడంలో ఈ గేయం స్ఫూర్తి మహత్తరమైనదన్నారు. ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్‌వద్ద సీఐ బి.సూర్య అప్పారావు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, రౌతులపూడి ఎస్‌ఐలు ఎస్ లక్ష్మీకాంతం, రామలింగేశ్వరరావు, శ్రీహరిరాజు, వెంకటేశ్వరావుతో పాటు సిబ్బంది వందేమాతర గీతం ఆలపించారు. అలాగే ప్రత్తిపాడు అఖిల్, మినర్వా విద్యాసంస్థల్లో విద్యార్థులు చటర్జీ, భరత మాత చిత్రపటాలకు నివాళులర్పించి వందేమాతర గేయాన్ని ఆలపించారు.

తొండంగి (ఆంధ్రజ్యోతి): శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. పెరుమాళ్లపురం ఉన్న త పాఠశాలలో హెచ్ఎం సత్యన్నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు గీతాన్ని గానం చేశారు. రావికంపాడులో హెచ్ఎం ప్రసాద్, బెండపూడిలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, కొమ్మనాపల్లిలో హెచ్ఎం నాయుడు, ఏవీనగరంలో ప్రధానోపాధ్యాయులు గాయత్రి దేవి పీఈ చిన్నయ్యపాలెంలో ప్రధానోపాధ్యయులు చిట్టియ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల నరనరాన దేశభక్తిని నింపిందని పలువురు పేర్కొన్నారు.

ఏలేశ్వరం (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ గురుకులంలో విద్యార్థినులు దేశభక్తిని చాటారు. వందేమాతరం గీతాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వందేమాతరం, 150 ఆకారంలో కూర్చున్నారు.

గండేపల్లి(ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో సిబ్బంది, విద్యార్థులు సామూహిక వందేమాతరం గేయం ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రొ.ఛాన్సలర్ డాక్టర్. మేడపాటి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే గండేపల్లి విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన చేశారు.

జగ్గంపేట(ఆంధ్రజ్యోతి): భారత మాతను స్తుతిస్తూ ఆలపించే వందేమాతర గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జగ్గంపేట కాపుసామాజిక భవనంలో వందేమాతరం 150 సంవత్సరాలు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై వందేమాతరం గీతం రచయిత బకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థల విద్యార్థులు వందేమాతర గీతాలాపనతో సభను ప్రా రంభించారు. కార్యక్రమం ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పాండ్రంగి రాంబాబు, కోట సత్యవతి, నకిరేడ్డి సూర్యవతి, శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత ,విద్యార్థులు పాల్గొన్నారు.

తుని రూరల్(ఆంధ్రజ్యోతి): వందేమాతరం గీతం ఆవిర్భావించి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం తుని పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్లతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వందేమాతరం గీతాన్నిఆలపించారు.

ఆత్మకమిటీని సమర్థవంతంగా నిర్వహించాలి

● జగ్గంపేట ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

● హాజరైన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, సత్యప్రభ

జగ్గంపేటరూరల్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): జగ్గంపేట-గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)కమిటీ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. చైర్మన్ పైడిపాల సూరిబాబుతో పాటు 24 మంది కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతులనెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జగ్గంపేట వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ చైర్మన్ పైడిపాల సూరిబాబు, 24మంది కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ పైడిపాల సూరిబాబును, 24మంది కమిటీ సభ్యులను ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్య ప్రభ, నవీన్, తుమ్మలపల్లి రమేష్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆత్మకమిటీ చైర్మన్ సూరిబాబు, సభ్యులు రైతులకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ



నూతన ఆత్మ కమిటీ చైర్మన్, సభ్యులతో ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్యప్రభ

మాట్లాడుతూ నూతన చైర్మన్ సూరిబాబు ఆత్మకమిటీని సమర్థవంతంగా నిర్వహించగలరని ఆయన గతంలో క్లస్టర్ ఇంచార్జ్‌గా మంచి పనితనం కనబరిచారని ఆ నమ్మకంతో ఈరోజు చైర్మన్‌గా నియమించామని అన్నారు. జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ , కొమ్ముల కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, జీనుమణి బాబు, పోతుల మోహనరావు, కత్తిపూడి బాబీ, అడపా తాతాజీ, సూరంపాలెం బాలు, జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నటుడు కార్తికేయ సందడి



అభిమానులతో కార్తికేయ

రౌతులపూడి, నవం బరు 7 (ఆంధ్ర జ్యోతి): సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి అన్న బుల్లాబ్బాయి కుమారుడు సినీనటుడు రెడ్డి కార్తీకేయ రౌతులపూడి లో సందడి చేశారు. స్వగ్రామం మల్లంపేట విచ్చేసిన కార్తీకేయ రౌతులపూడి శుక్రవారం రాగా అభిమానులు ఆ యనతో పోటోలు దిగారు. వాడెవ్వడూ, దోస్తు, ప్రేమ బంధం సినిమాల్లో తాను నటించానని తర్వాత కొత్త ప్రాజెక్టులో హీరోగా నటిస్తున్నట్టు తెలిపారు. మాటీవీలో మల్లి, ముద్దమందారం సీరియల్స్‌లో నటిస్తున్నట్టు చెప్పారు.

శ్రీ ప్రకాష్‌లో రిమ్‌జిమ్ వేడుకలు



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

తుని రూరల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలలో రిమ్ జిమ్ 2025 వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. విద్యార్థుల మధ్య నిర్వహిస్తున్న పోటీలు ఆసక్తికరంగా జరుగు తున్నాయి. తుని, పాయకరావుపేట, అన్నవరం శ్రీ ప్రకాష్ విద్యార్థులు సుమారు 5500 మంది విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్యం, సంగీతం, ఆటలు, క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ వంటి అనేక అంశాల మీద జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 31ర కాల పోటీలు నిర్వహిస్తున్నామని విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభాపాట వాలను వెలికి తీసేందుకు ప్రతీ సంవత్సరం రిమ్‌జిమ్ వేడుకలను ఏర్పాటు చేస్తున్నామని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్ ప్రకాష్ తెలిపారు. ముగింపు కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరగనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి అతిథులుగా ది హిందూ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శ్రీదర్ ఆర్నాల, జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జీవీఎస్‌ఆర్ దీక్షితులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ ఎంవీవీఎస్ మూర్తి, ప్రోగ్రాం కన్వీనర్ నీలాదేవి, అకడమిక్ ఇంచార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థల సేకరణపై ఫిర్యాదు

రౌతులపూడి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి గ్రామ మధ్యలో బహిరంగ మరుగుదొడ్లకు చెందిన స్థలాన్ని చూపించడాన్ని సుర్ల శ్రీను, అప్పలనాయుడు, భద్రాచలం, కొందరు మహిళలతో పాటు పలువురు వ్యతి రేకించారు. స్థల సేకరణపై ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వరరావు ఫిర్యాదుదారులను స్టేషన్‌కు పిలిచి విచా రణ చేయగా గ్రామం మధ్యలో పోలీస్‌స్టేషన్ వద్దని ఆ ప్రదేశంలో గ్రంథాలయం, పిల్లలకు పార్కు నిర్మించాలని కోరారు. గ్రామశివారున ప్రభుత్వం పేదలకు కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాల వద్ద నిర్మించుకోవాలని వారు సూచించారు.

'ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంచుకోండి'

ప్రత్తిపాడు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవం సందర్భంగా ప్రభుత్వం - సుపరిపాలన అనే అంశంపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ వ్యవస్థల పట్ల అవగాహనపెంచడం మంచి ప్రయత్నం అని ఇది వారిలో చైతన్యం, బాధ్యతా భావాన్ని కలిగిస్తుందన్నారు. బాలికలకు ప్రాథమిక హక్కులపై శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ లక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీవో పీడీఆర్ పద్మావతి తెలిపారు. విద్యార్థులకు ధ్రువపత్రాలు భద్రపరుచుకునే ఫైల్స్ బ్యాగ్‌లను ఎమ్మెల్యే సత్యప్రభ, జిల్లా శిశు సంక్షేమ ప్రాజెక్టు పీడీ లక్ష్మి అందజేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి కత్తిపూడి బాబి, కూటమి నాయకులు కన్నబాబు, వెంకట్రావు, జగదీష్, సీతారాం, తహశీల్దార్ ఎం.సూర్యప్రభ, డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథ్, ఐసీడీఎస్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రత్తిపాడు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని మండల పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు ముక్కు సుబ్రహణ్యంం కోరారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద మండల పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెన్షనర్లకు రావాల్సిన 3డీఏలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలన్నారు. పీఆర్సీ కమిటీని వేసి చైర్మన్‌ను నియమించి మధ్యంత భృతిని మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు 2024 జనవరి కరువు భత్యం మంజూరు చేయడం పట్ల పెన్షనర్లు కృతజ్ఞతలు తెలిపారు. గతనెలలో మృతి చెందిన విశ్రాంత ఉద్యోగులు బుర్రేకోటేశ్వరరావు, సింగిలిదేవ్ అప్పారావుల మృతికి సమావేశంలో సంతాపం తెలిపారు. పెన్షనర్ల సంఘం నాయకులు రామం, చుక్క సత్యనారాయణ, పీవీ రమణ, ఎం.రాజారావు, కె.సుబ్బారావు, మద్రిపూడి సుబ్రహ్మణ్యం, శేషగిరి రావు, సీతారాం, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'గొర్లికి జనసేన ఇన్‌చార్జి బాధ్యతలివ్వండి'



ఎంపీ ఉదయ్‌కు సంతకాల సేకరణ పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

శంఖవరం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు జనసేన ఇన్‌చార్జి బాధ్య తలు గొర్లి నాగేశ్వరరావు ఇవ్వాలని రౌతులపూడి, శంఖవరం మండలాలకు చెంది న జనసేన కార్యకర్తలు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌ను కోరారు. గురు వారం రాత్రి కాకినాడ ఎంపీ నివాసంలో కలిసి సంతకాలు సేకరణ పత్రాన్ని అం దజేశారు. ప్రత్తిపాడుకు జనసేన ఇన్‌చార్జ్ లేనందున నియోకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నాగేశ్వరావుకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమ ంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెలీ కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యు డు మేకల కృష్ణ, జనసేన జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, కాకినాడ పార్ల మెం టరీ కమిటీ సభ్యులు గౌతు లక్ష్మి, సత్యశెట్టి రాజేష్, ఏ. మణిరాజు, పోలం వెంకటరత్నం, అడపా వంశీ, తేటకాయల పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం

అన్నవరం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహో మం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ,సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠి ంచారు. పవిత్ర హోమగుండంలో సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అన ంతరం భక్తులకు తీర్థప్రసాదాలందజేశారు.

ఎస్ఎల్‌వీ స్కూల్లో స్పోర్ట్స్ డే

కిర్లంపూడి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి):మండలంలో జగపతినగరం ఎస్ఎల్‌వీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిర్లంపూడి ఎస్‌ఐ సతీష్, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు విచ్చేశారు. స్పోర్ట్స్ డే జ్యోతిని కిర్లంపూడి ఎస్‌ఐ సతీష్ వెలిగించి క్రీడలను ప్రారంభించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌వీ వ్యవస్థాపకులు తిబిరిశెట్టి వెంకటేశ్వరరావు, కన్వీనర్ కొల్లా సూరిబాబు, కరస్పాండెంట్ కొల్లా సత్య సరస్వతి, ప్రిన్సిపాల్ ఉపేంద్ర, బీజేపీ నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆదిత్య' అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



ప్రొఫెసర్ రాంబాబు

గండేపల్లి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలో సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఫ్రెష్మన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బాసిరెడ్డి రాంబాబు కె.ఎల్.యూనివర్సిటీ గుంటూరు నుంచి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రొ.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కె.ఎల్. యూనివర్సిటీ గుంటూరు ప్రొఫెసర్ డాక్టర్ బి.శివ నాగయ్య నేతృత్వంలోని రాంబాబు సమర్పించిన థీసిస్ శీర్షిక ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలోని సాంకేతిక విద్యార్థులు మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించడానికి టాస్క్ ఆధారిత భాషా బోధనా పద్ధతి అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డాక్టర్ బాసిరెడ్డి రాంబాబు భవిష్యత్‌లో ఉన్న శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డిప్యూటీ ప్రొ.చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

సినీ రంగలో ప్రతిభ చాటాలి: యనమల



తేటగుంటలో సినిమా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యనమల

తుని రూరల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సినీ రంగంలో తుని,పరిసర ప్రాంతవాసులు ప్రతిభ చాటాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. తేటగుంట టీడీపీ క్యాంప్ కార్యాలయంలో తపస్వి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాణం అవుతున్న రోలుగుంట సూరి చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను యనమల ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక కళాకారులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందన్నారు. చిత్ర నిర్మాత, నటీనటులను యనమల అభినందించారు. ఈ సినిమా ఆర్థికంగా మంచి లాభాలుతెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటనందూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యో తి): కెఇ చిన్నయ్యపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ బి వీరభ్రరావు తెలిపారు. కోటనందూరు సెక్షన్ పరిధిలో పి.కొట్టాం, కెఇచిన్నయ్యపాలెం ఎ ల్‌డిపేట తదితర ఏరియాల్లో ఉదయం 9 ను ంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాలల హక్కులపై అవగాహన

కోటనందూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బాలల హక్కులపై కోటన ందూరు ప్రభుత్వ కార్యాలయాల్లో అవగాహన కల్పించారు. మండలంలోని పాఠశాలల్లో ఎం పిక చేసిన 15మంది విద్యార్థులకు కోటనందూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ టి.రామకృష్ణ బాలలరక్షణ, శాంతి భద్రతలు పరిరక్షణ, చట్టపరమైన అంశాలపై వివరించారు. తహశీల్దార్ విసత్యనారాయణ, అధికారులున్నారు.